గోలకొండ పత్రిక

శ్రీ

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ బ॥ ౧౫ శనివారము. (౨౭ ఆగస్టు ౧౯౨౭) { సంచిక ౩౭

దంతములు—ఆరోగ్యము

(డాక్టరు రామకృష్ణారెడ్డి గారు)

దీర్ఘాయువు దృఢకాయము కావలయునను వారికి నొసంగు సూత్రము, దంతములయందిమిడియున్నది. అందుచేత వానిగూర్చి తెలిసికొనుటావశ్యకము.

ప్రతిమనుజునికి జన్మమునందు రెండు ఘట్టములగు దంతములు (పండ్లు) వచ్చుట ఎల్లరకు తెలిసిన విషయమే. అవి యిరువది పాలదంతములును, ముప్పది రెండు శాశ్వత దంతములును.

పాల దంతములు శిశువునకు ౭ మాసముల నుండి వచ్చుట ప్రారంభమై, మూడవయేట ముగిసి, ఆరవయేట వదలును. మొదట ముందటి క్రిందిపండ్లు రెండు వచ్చునపుడు కొందరు పిల్లలు అతిరోగపీడితులగుదురు. అందుచే బలహీనులగుదురు. ఏడాదివరకు పాలుద్రాగుచున్నప్పుడు పండ్లు వచ్చును, రెండవ ఏటను నాలుగును, మూడేండ్లవరకు యిరువది తాత్కాలికపు పాలపండ్లు ఉండును. ఆరేండ్లు రాగానే శాశ్వతపు పండ్లు రానారంభించును. మొట్టమొదటి నాలుగు శాశ్వతపు పండ్లు పాలపండ్ల వెనుక వచ్చును. తరువాత ముందటి పాలపండ్లు పూడి శాశ్వతపు పండ్లకు స్థలమిచ్చును. ఇదే రీతిగా మిగత పాలపండ్లు పూడి శాశ్వతపు పండ్లకు తావునొసగును. ఇట్లు ముప్పదిరెండు దంతములు వచ్చువరకు ౧౮ నుండి ౨౫ సంవత్సరములు పట్టును.

పాలపండ్లు శాశ్వతపు పండ్లు వచ్చువరకు, శిశువునకు వతిక్షుద్రముగా కాపాడవలయును. అట్లు చేయని యెడల పండ్లవరస ముత్యాల వరసవలె నుండక వెనుక ముందుకు కుదురాలియుండును. అనేక జాడ్యములు పోలు చేయును. అందుచే మరణసంఖ్య హెచ్చుచున్నది. కొందరు తెల్లవిత్తనములు తల్లులు పూరాలో చదు లేక శిశువు పుట్టినప్పుడు వేస చదువుకొనియుండక యెడనగా పెట్టి...దాన్ని... గట్టి పడును... శీఘ్రముగా ... యిప్పుడు పండ్లు వచ్చును ... ఇవన్నియు ...

...ఇంగుటచేత దంతములు పెరిగి బయటికి కనుపడును. కనుక వికార స్వరూపము కున్నది. మంచి బిడ్డలు పుట్టవలయునన్న తల్లి దండ్రులు తమ దంతముల శుభ్రముగా నుంచుకొనుటయే కాక శిశువునకు కూడ నల జాగ్రతగా పెంచ వలయును.

కవుంతులచే దంతములు దేహమునకొక ముఖ్య కార్యమునకు నొసంగ బడినవి. అది యెట్లనగ ఆహారమును చక్కగా నమిలి తినుటకు నమలి తినుటవలన కఠిన పదార్థము లన్నియు మృదు పదార్థములుగా మారుటచే జీర్ణకోశమందు మధుర, పైత్య, రసములతో మిశ్రమై అతివేగముగా ఆహారము జీర్ణమగును. నమలి భుజించని యెడల పదార్థములు వివిధ రసములతో కలియవు. ఇట్లు అజీర్ణమగుటచేత సాధారణముగా రాత్రి భోజనము వదలుకొందురు. ఇంజనుకు ఎట్లు బొగ్గు, నీరు కావలయునో అట్లు మన శరీరమునకుకూడ నీరు, ఆహారము అత్యావసరములు యెల్లరకు తెల్లమే. ఆహారము తగ్గించుటచేత దేహపటుత్వము తగ్గి, దిన దినక్రమేణ ఆయువు తగ్గును. ప్రాణమన్న అత్యక్రమ కదా! మరణమన్న అతిభయముగదా! అట్టి భయంకర మైనది తమంతట తామే నిరూపించుకొనుచున్నారు. దంతములు దేహారోగ్యమునకు దోహదము చేయుటయే కాక శబ్ద ఉచ్చారణమునకును, రూపమునకును దోహదము చేయుచున్నవి.

ఆహార పదార్థములు యిరుగ్గులమీదను, పండ్లమీదను, మరియు పండ్ల సందులలోను యిరుకను, సరిగా నోరు శుభ్ర పరచనియెడల నాపండ్లలో చిక్కిన ఆహార పదార్థము కుళ్లును. కనుక సూక్ష్మ క్రిములు వచ్చుట పుట్టుటచే యిగుళ్లు ఉబ్బును. అందుచే పండ్లు నొప్పి (పుప్పి) ప్రారంభమగును. మామిడి పండ్లుతిట్టలో నొక పండు ముగ్గిన మిగత పండ్లు వెంటనే యెట్లు కుళ్లునో అటే విధముగా దంతములుకూడ చెడును. అట్టి పదార్థములతో యిక్కడ క్రిములు లోనికి పోయి అన్నముతో పోయి జీర్ణమగుటచే అజీర్ణమగును. ఇంతియేకాక ఉపద్రవమునకు శీఘ్రముగా లోనగుట్టి కుండికొను వ్యాధులును, నరములకు సంబంధించిన వ్యాధులును, సరిపడనిచుక్క పెరుచు శ్వాస మార్గ సమయును, సూక్ష్మ క్రిములను కలిగి యుండును. అందుచే నెవ్వరును దగ్గర రానివ్వరు.

దంతములు చెడుటకు మరికొన్ని కారణములు గలవు. కొందరు మహాశయులు తాంబూలములు అమితముగా వాడు కొనెదరు. తాంబూలములోని సున్నము యిగుళ్లను పాక్కించును. అందువలన పండ్లు చెడును.

దంతమునకు తెల్లగానిలిపపుడు, దానిపైనుండు తెల్లని పదార్థము చెదిరిపోవుటచే పండ్లు చెడును. బహుజనులు సుఖవ్యాధులు కలిగియుండుటచేత రక్తము మున్నగు ఔషధములు తిందురు, ఈ పాదరసము తినుటచేత పండ్లు నశించుముగా నూడును.

మన పూర్వులు కఠిన పదార్థములు భుజించుటచేతనో, లేక నాగరిక పద్ధతుల నవలంబించక పోవుట చేతనో, వారు మిక్కిలి ఆరోగ్యమైన దంతములు గలిగి వారి జీవితమందు పెట్టి జాడ్యము పెరుగక శారీరిక, మానసిక, ఇతర శక్తుల వశపరచుకొనిరి. ఇప్పుడున్నవారో చిన్నలనుండి పెద్దలవరకు అజీర్ణమనునది ప్రతివారినోట వెలువడుచున్నది. ఇది మన భావలోపము కాక మరేమగును?

పండ్లు చెడక మునుపే కాపాడుట మంచిది. కనుక క్రింద పద్ధతుల నవలంబించిన మేలు కలుగ వచ్చును.

1 ఎన్నిసారులు పండ్లను తోముకొనెదరో నన్నిమారులు శుభ్రపరచుట మంచిది. అగను పక్షమున ప్రతి దినము ఉదయమును, రాత్రి పరుండుటకు మునుపును శుభ్రపరచవలయును.

2 దంతములు శుభ్రపరచుటకు వేప, బొగ్గు, మొదలగునవి వదలి వేప, ఉత్తరేణి, తుమ్మ మొదలగు పుడకలతో శుభ్రపరచుట ఉత్తమము. ఒకవేళ అవి దొరకనిచో బాగుగా కాలిన కట్టె బొగ్గును, కొంచెము ఉప్పువేసి మెత్తగా చూర్ణము చేసి వాడవచ్చును. బాదాము కాయల పొట్టు బాగుగా మాడ్చి, కొద్దిగా ఉప్పు మరియు పటిక వేసి నూరి వాడుకొనవచ్చును. బాదాము కాయల పొట్టు మాడగా ...

వాడవచ్చును. కొబ్బరిపీచుతో [illegible] దాసన దును
మొదలు వాడుదురు. ఇది వాడుటచే యిగుళ్ళ మాంసము చెడును. దంతములు కాటి రూపము పోవును. బొగ్గుముక్క లటికినట్లు ఉండుటచే చెడుపు చేయును.

నవ నాగరీకులు పశ్చిమ దేశములలో నొక పండ్ల కుంచ (Tooth brush) వాడెదరు. పశ్చిమ దేశములలో తమ వసతి ప్రకారము సమయానుసారము శుద్ధి చేసికొని పరమోచితముగా యున్నారు. మన భారతీయోద్దరులు వానికిని సరియైన పద్ధతుల ననుసరించ వండిన మేలు కలుగుటకు మారుగా హాని కలుగును. మరి పండ్ల కుంచ వాడుటకు ముందు కొంత అరగంట కాలము 40% కార్బాలిక్ లోషన్‌లో నుంచినచో దానిలోనున్న సూక్ష్మ క్రిములు మరణించు. అందువలన హాని కలుగదు. ఈ పండ్ల కుంచ గాని, పుడకగాని సరియైన పద్ధతుల ననుసరించవలయును.

3. ముఖము కడుగుకొనునపుడు యిగుళ్ళను పెద్ద వేలును చూపుడు వ్రేలుతోను మధ్యనుంచి కొన్ని నిమిషములు మర్దించవలయును. అట్లు చేయుటవలన యిగుళ్ళనున్న హాని పోవుటే కాక పండ్లయొక్క పటుత్వము గట్టిగా పట్టుకొనును. అందుచే దంతములు శుభ్రముగా నుండును.

కొందరు తమ కార్య బాహుళ్యముచేతనో శుభ్రపరచుట అనవసరమనియో, లేక సోమరితనము చేతనో, తమ దంతములను శుభ్రముగా నుంచరు. అట్టివారికి శుభ్రపరచు విధానము తెలియదనే వాదెవ్వరికైనను.

దంతధావనపు [illegible] చేయుగా తోమవలెను. యిగుళ్ళ దంతముల యొక్క [illegible] మురుకును ప్రారంభించి క్రింది యిగుళ్ళపైకి తోమవలెను. ఇదేవిధముగా మరొకటి క్రిందను [illegible] వచ్చును. చెడిపోయిన పండ్లయొక్క తలలపై బంగారు (Crowns) మెట్టించుకొనుటచే పాచి ఏర్పడి యుండును. పీటిని నెప్పుడు పరీక్షించి శుభ్రపరచవలె. లేనిచో పలుమారులు పుడకతో తోమిన శుభ్రపడదు. ముందటి పండ్లయొక్క లోపలి భాగము పల్లముగా నుండుటచే వెనుక ముందును తోమినను శుభ్రపడదు. పండ్లలో సందులున్నయెడల పుడకచే శుద్ధి చేయవచ్చును. పండ్లలో నేదేని సన్న చీపురు పుల్లలతోను, ఇతరములతోను తీయుటచే దంతములకు హాని కలుగును. పండ్లు చీముపట్టిన సాధ్యమైనంత తొందరగ చికిత్స చేయించి కొనుటకు ప్రయత్నించునపుడు దంత వైద్యుల నుపచారము చేయుడు.

పండ్లనొప్పి ప్రారంభించగానే వేడినీడచే హాదవడను దినమునకు రెండు మూడు పర్యాయములు కాపడము నొకగిలాసు వేడినీళ్ల (1/4 సేరు) లో చింతగింజంత పటికవేసి పలుమారు పుక్కిలించినచో నొప్పి మారును. ఇగుళ్ళనుండి రక్తము వచ్చిన మాచికాయ చూర్ణము వదిమిన తగ్గును. ఇగుళ్ళనుండి చీము రానారంభించగానే నొక 1/4 సేరు వేడినీళ్లలో వేసి దినమునకు [illegible] మానిపోవును. [illegible] వేసి పుక్కిలించినచో [illegible] నెప్పులు మరల రాకుండును. అందుచే [illegible] కొన్ని దినములు చేయవలయును.

చాల కాలమునుండి పండ్లయందు చీము కల [illegible] చూర్ణము నుపయోగించవచ్చును. ఇది ఆరోగ్య దశయందు కూడ వాడవచ్చును. శుద్ధపరచిన పొంగటి కర్పూరము ఒక భాగము, కాచు రెండు భాగములు, సీమచున్నము క్రీటపెప్పరట్ వాలు గుభాగములు చేరవేసి సన్నని చూర్ణముచేసి అది కలిపి దినమునకు ౧-౨ పర్యాయములు పండ్లు తోముటకు నుపయోగించవచ్చును.

దంతములను చిన్న తనమునుండి పరిశుభ్రముగా నుంచిన ఆరోగ్యము కలుగునని తెలుసుకొంటిమి. అందుచే తల్లిదండ్రులు కడు జాగ్రతగా చూడగలరు. బాలురను పాఠశాలకు రాగానే ఉపాధ్యాయుడు ప్రతిదినము దంతములు పరీక్షించిన చాల మేలు చేసిన వారగుదురు.

సారస్వత మందిరము

"స్వైర హైందవి" (వేశ్యా...)

27-8-27

సీ॥ తనుదాఁకఁ జచ్చినంతనె కిరాతుని దగ్గు
మనఁ గాల్చివేసిన యతివ మిన్న
తనపెంపుటుకలను బట్టిన మూర్ఖుఁడీల్గిన
యందాఁకముడి వేయనట్టి సాధ్వి
చెఱఁ బెట్టఁ బడియు దుశ్శీలు కాసింపక
తన పతివ్రత్యముగాచుకొనిన ప్రౌఢ
చనిపోయియుండిన తన భర్త మఱల బ్ర
తికింపఁ జేసిన స్త్రీలలామ

గీ॥ యుండెనే యీ భారతావని యందె కాదె?
పుట్టి, తిని కోడనచ్చిన పురుషుఁ బెండ్లి
యాడి వేరొక్కరుని కలనైనఁ దలఁప
కెల్లు కీర్తి గడించిరో యెఱుక పడదె?

సీ॥ వెలయాలు రంభ మీరలు వేల్పుల కూబ
రుని గాక వేరొక్క రుని వలచెనె
దివ్యకామిని వరూథిని యొక్క ప్రవరుని
కోరి వేరొకరునిఁ గోరినదియె
ఊర్వశి వేశ్యయా? కాదా? విక్రమ
మేదినీపతిని ప్రేమింపలేదె
వేశ్యకుఁ బుట్టిన వెలది శకుంతల
పరమ పతివ్రతాత్వంబు గనదె

గీ॥ అకట మీరెల్ల యాంగ్లైన నైతిరేమి
కానిమీవల పొక్కరికై జనింప
బోకొ యిలు జనించిన యుండెనేని
యదిరసాభాసమగు గాదె యబలలార

సీ॥ సౌందర్యమా! దైవ సంకల్పితము గాని
మనసు వచ్చిన మాడ్కి గాదు.
తారుణ్యమా! శాశ్వతము గాదు మధ్య వ
చ్చిన యది మధ్యనే జీర్ణమగును.
సరసుల నానంద పరుపనే గాని శా
మార్థమే గాదు గానాదికళలు
పై బూటకముల కల్పనగల్గు ప్రేమ యి
ద్దరయందు గూడ వాస్తవముగాదు.

గీ॥ మానినులు గాన [illegible] మబ్బుగలదు
[illegible] యొకని మాత్రే సకాని
[illegible] ప్రేమించుకాని
[illegible] ప్రేమించుటాప

ఉ॥ ఒక్కతెకొక్కఁడున్నతియు [illegible] కుండనేర్చెనో
యిక్కలి మానవుల్ [illegible]
ల్మక్కువ గల్గి [illegible]
చిక్కులు నేల? [illegible] స్వైరహైందవీ!

ఉ॥ మీకొకరెంటియో గలదు మేలరి యట్టుల నుండనిండికా
మాకొరకై [illegible] లౌట మేలు, లే
దా! కరుకష్టముల్ల లగు, వంగ స్త్రీలును మిమ్ము జూచి మీ
పోకలె బోవజూచెదరు మోసము నెంబకు మంద్ర దుపూరుషుల్.

వ్యవసాయ పరితాపము

(గంగుల శాయిరెడ్డిగారు)

సీ॥ పశువుల నెమ్మి పాతకంబునకోర్చి పరదేశమునకుఁ బంపినావు
గానుగ పిండిని కసకరించి యునుమాని యితరుల చేతికందిచ్చినావు
పేడను ప్రీతితో పిడకలుగా జేసి కట్టెలకితెంచి కాల్చినావు
నేలను సమముగ నెయ్యితో సేయక నీటిలో సారము నెట్టినావు.

తే॥ గీ॥ పసుల బలమును సంబరిగెను పాడెదఱగె
భూమిని సత్తువెయ్యుడె పొలము లెండె
నాంవతెరున్న జెందుకు కనలు మాని
కర్షకా! నీకు నింకేమి గిలదు దిక్కు?

సీ॥ గ్రామాధికారులు [illegible] యెక్కువిస్తు [illegible] బెట్టు మండ
వర్తకులెప్పుడు వడ్డి క్రిందికి పచ్చు లాభంబు పూర్తిగా లాగుచుండ
పనివారలేకమై పండిన ధాన్యంబు విచ్చలవిడిగ [illegible] చుండ
ఉద్యోగవర్గంబునున్న [illegible] పాలు పేయుచుండ

తే॥ గీ॥ విద్యలెల్లను విడనాడి వెత్తిఁగిది
పరుల పాలిటి గోతివిమై బాధపడుచు
కమలుమూసుక కాలంబు గడుపుచుండి
కర్షకా! నీకు నింకేమి గలదు దిక్కు.

సీ॥ కనుపాలబడిపటకు గడ్డిమైనను లేక
నెన్లకొట్టములందు నెత్తుబడెను
ఎండవానలలోన నెప్పుడు బడియుండి
ముఱిగి ముక్కిన దొమ్ము మూలబడెను
కట్టిగాగలిచేత కదుపడి కోచున్న
తెరుల చేపైరంత తెల్లబడెను
పెండ్లముల్లప్పుడు పెక్కుచిక్కులబడి
కూలివాలిని చేసి క్షుత్తలబ్బడెను

తే॥ గీ॥ అదుపుదప్పిన సెపార్లలామకోనరు
ఫలితమో లేకనెందునో పైరుముందు
కన్నులనుమూసికొన్నావు పన్నుగట్టు
కర్షకా! నీకునింకెట్లు గలదు దిక్కు.

తమాషా ముచ్చటలు

(ఒక హాస్య ప్రసంగి)

వచ్చినవయ్యా మళ్లీ తమాషా ముచ్చటలు, మూడు వారములకు సరే, హైదరాబాదువారు కొందరు దొరవారిభార్యకూ, వారిమేనల్లునికీ, ఉత్తరములు వ్రాసి ఆక్షేపణలు చేయటం, వారేదో జవాబు వ్రాయటం, జవాబుకు మళ్లీ జవాబు పోవటం, తరువాత పెద్ద సభ జరుగుటం, రెండువేల ఒనులు పోగు కావటం, గిరాధి పతులను ఒకవేపూ, ప్రభుత్వమును ఇంకొకవేపూ ప్రార్థించటం, అంతటితో అయిపోయింది మబ్బు దట్టముగా పట్టటం, ఉరుములు గంభీరముగా ఉరుమడం వర్షం కురియుటము పూర్తియయింది ఇక పంటలు పండటము ఒకటే తక్కువ అంతా అయిపోయింది

* * * *

"ఎట్లాగయితే అట్లా అమెగారి, దొరవారి మేనల్లునికి మాత్రము దట్టమైనవాడు సుమా పట్నము వాండ్ల సవాళ్లకు చకచక గుక్కతిప్పకుండా జవాబు వ్రాసినాడట ఆయన ప్రశ్నలకు హైదరాబాదువారు చక్కిడీకేటువింటి జవాబులు వ్రాసినారట కాని దొరవారి మేనల్లుడు వ్రజపురుషుడు పంచి కృత్యగల, ప్రజ్ఞగల అవ్వాలుదర్జా వకీలు సామాన్యుడా? జవాబులుచూస్తేనే, చేసి చెప్పకపోయినా, వ్రాసినమాతకు కొంకు వంక లేని వకీలు అని తెలుస్తుంది సుమా షహబాష్ నోరు మూయించినాడు మాకు" యని కొందరు అన్నారు

* * * * *

"అయితే యేమిజవాబులేంది అసలు ప్రశ్నలకు జవాబేలేదు ఏవో కొన్ని ప్రశ్నలతో ఘుమాయించినాడు అంతే యన్నాడు ఒక బ్రాహ్మణుడు

* * * * *

"కాదటయ్యా, హిందుకడుపు చల్లగాను వకీళ్లు అట్లాగే జవాబు రాస్తారటయ్యా అసలు సంగతులకు జవాబుచెప్పక, పైపైనకే ఎగురగొట్టే ప్రశ్నలు కొన్ని ఉంటయట మావాడు ఏదో చేయచెప్పినాడోయి—యటువంటిఆక్షేపణలకు ఏమావృజర్లు యుంటారట ఇట్టి బాయీ? ఇచ్చితోయినా, ఏదో వాటిల్లి కడుపు కాలిపోను, యంటారటయ్యా! నాటి జవాబులలో పడిపోతే యసలు ప్రశ్నలకు జవాబు చెప్పవలసిన పనే ఉండదట యడిగేహక్కునీకున్నదా? నీయుద్ధ కారము హద్దు ఎంతవరకు? నీవు ఏవిధమైన ఎట్టి హిందువువు? ఇటువంటి ప్రశ్నలు అడుగవచ్చునట కోర్టులో ఎట్లా సవాళ్లుచేసి పడగొట్టవచ్చునో యట్లాగే సవాళ్లు చేసినాడట వకీళ్ల ప్రజ్ఞయుంటే యట్లా ఉంటుందయ్యా" యన్నాడు బలే వకీలు తండ్రి

* * * *

"బహదురుపోల్, మొత్తముమీద, దావా, జవాబుదావా, జవాబుల్ జవాబు, మూడు లాంఛనములా జరిగినట్లైనది ఇక కొంటిసినది తనఖీలు (సారాంశాలు) సుబూతు తర్వాత ఫైసలా, జరుగవలసిన చర్య ఇంతేకదా!" అంతకు మించితే మురాఫా, "అంతేకద" అన్నాడొక వకీలు

* * * *

"అది సరేగాని, పెద్దపల్లిలో కర్మ చేసినారటే బ్రాహ్మణులు వచ్చినారట, దానములు గ్రహించినారట, కర్మకాండ జరిపినారట, వాండ్లూ సామాన్యులు కారు సుమా! పట్నములో ఏమి జరిగినా మాకు మాదొరవారికి కర్మమేము ఇంకముందు బ్రాహ్మణులము ఉండి చేయించకుండా ఊరుకుంటామా అని చేయించినారట కొందరు, లోకజ్ఞానము లేనివాండ్లు ఆక్షేపించితే పెద్దలు "ఛీ అట్లాపనికి రాదు" అని వాదించినారట హిందూ మతము ఎంత ఉదారమైనదో, చూచినారా? ఇట్టి ఉదారత లేకపోతేనే ఇట్లా పూర్తా కొన్నూ కల్ప వృక్షము వలె వర్ధిల్లుతూ వున్నదా? అన్నాడొక మహా నయుడు

* * * *

"ఇది ఏమి కొత్త సంగతయ్యా, ఇంత గోలకు పూర్వము కబీరుదాసు గాక్కే, ఇతడు మావాడు, మేము కర్మ చేస్తామని తురకలు పోరాడినారు తుదకు ఇతడు సర్వ మతస్థులకు మిత్రుడు ఇతని ఉద్దేశములకు హద్దు పెట్టవద్దు ఎవరిష్టము వచ్చినట్టు వారు మర్యాద చేయండి అన్నారు పెద్దలు నాటి ఉదాహరణమే నేటికి కనపడ్డది ఆశ్చర్యమేమి? మన దొరవారు ధన్యులు" అన్నారు ఒక వేదాంతిగారు

* * * *

"నిజము చెప్పినావు, నీకడుపున యంబలి పోయ్య తెలుగు శవముకు, హిందువులు, మహమ్మదీయులు, పార్సీలు, క్రైస్తవులు, యస్పృశ్యులు మానినారు పెద్దపల్లి దొరవారు యటువంటి వారే యనుకో గూడదూ గజిబిజి పాలించండయ్యా! ముందేమి జరుగుతుందో చూతాము" అన్నాడొక జాతీయవాది

* * * *

ఎట్లాగైతే నేమి, నేటికి సీతాధిపతులు జ్ఞాపకము వచ్చినారయ్యా నవనాగరికులకు, సీమకు పోయి వచ్చినప్పుడు, రజస్వలావివాహములు చేసికొన్నప్పుడు, వితంతూద్వాహములు యవలంబించినప్పుడు, సర్వవర్ణ సమావేశ భోజనములు చేసినప్పుడు, జ్ఞప్తికి రానట్టిన్ని నిరదణ పాశైనట్టిన్ని పరమహంసం పరివ్రాజకాచార్య వర్యులు నేటికి కనుపడినారు ముందు వీరి గౌరవము హెచ్చునేమో! హిందూ మతమునకు సంస్కార విషయమున కట్టు ఏర్పడునేమో! యట్లే యగుగాక!

దేశబంధు

కడవర్గు గ్రామపు రైతులమొర

(విలేఖరి)

నల్లగొండ జిల్లా జనగామ తాలూకాలోని కడవర్గు గ్రామపు రైతులు క్రింది యర్థమునగల తంతులు మహాఘనత వహించిన నిజాము ప్రభువు గారికిని, సదర్ అజం బహద్దరు గారికిని, గత సోమవారమునాడు పంపుకొనిరి —

"మా పశువులను మేపుకొనుటకు యత్యవసరముగా నుండినట్టి మా గ్రామపు బంచరాయి భూమిలోని, కొంత భాగమును విడదీసి బ్రిటిషు హిందూ దేశములోని గుంటూరునుండి వచ్చిన శివారెడ్డియను క్రైస్తవునకు పట్టాగా యియ్యబడినది తహసీలుదారు, తాలూకుదారు, మాల్గుజారీ మొహతమిమ్, తుదకు మాల్గుజారీ సదరుల్ మొహాము, అందరును శివారెడ్డి విషయమున పక్షపాతులై యున్నారు ఒక యూరపియను క్రైస్తవ పాదరీయొక్క ...లకు ఒడిబాడ, ఈ వ్యవహారమున ఉపయోగింప బడుచున్నదని మాకు భీతికలదు బంచరాయి భూమిలోనుండి ౧౫౦ ఎకరములు తగ్గించుట వలన మా పశువులు మేతలేక మాడిపోగలవు బయటినుంచి వచ్చిన యొక క్రైస్తవునకు బంచరాయి భూమిలోని యొక భాగమును ఇచ్చుటకు ప్రత్యక్షమగు కారణమేమియును అగుపడుటలేదు అతని విషయమున ఫర్మాను ఏదియులేదు అతనికొరకు ప్రత్యేకముగ ఖానూను నిర్మించబడి యుండలేదు గ్రామస్థులకు తీవ్ర నష్టము కలుగుచుండ బంచరాయి భూమిని ప్రత్యక్షముగా పొందు హక్కు కలుగుటకు అతడు ప్రభుత్వము వారికై చేసిన గొప్ప సేవ ఏదియును లేదు ఈవిషయమై జరిగిన కారవాయి యంతయు ప్రత్యేకముగా ఆలోచించుటకును, నిష్పక్షపాతముగ విచారణ చేయుటకును అర్హమై యున్నది మహాఘనత వహించిన ప్రభువుగారియొక్క ప్రియులును, నోరులేని వారును, నిస్సహాయులును నగు బీద రైతుల హక్కులకు పైనుండి క్రిందివరకు అధికారులందరును ముఖ్యకరముగా నిరసించిరి నిజాం రాష్ట్రపు భూమ్యాదాయ శాసనము యొక్క ౫౮ దఫాలోని నియమములుపూర్తిగా నిర్లక్ష్యము చేయబడినవి ప్రభుత్వము వారి భూమ్యాదాయ శాఖకు వేల రూపాయలు నష్టము కలిగినది ఈభూమి పదివేల రూపాయల విక్రయమునకు తగియున్నది తక్షణమే విచారణ సల్పుటకును శివారెడ్డికి పట్టా ఉంచ వలసినదిగా మాల్గుజారి సదరుల్ మొహతము గారు ఇచ్చిన హుకుమును యొక్క అమలును ఆపదల చేయుటకును, మహాఘనత వహించిన ప్రభువు గారిని మహా వినయముతో ప్రార్థించుచున్నాము మహాఘనత వహించిన ప్రభువుగారి దయా పూర్వములగు ఆజ్ఞలకు వేచియున్నాము ఈ యుపకారమునకై గాను ప్రభువుగారి బీదరైతులును, వారి నోరులేని పశువులును కృతజ్ఞత కలిగి యుండగలవు"— జగ్గ రామయ్య వగైరా రైతులు

ఈ వ్యవహార సంబంధమైన కథ, రాబోవు సంచికలో వ్రాయబడును నిజాము రాష్ట్రములో కలుగుచున్న చాలముఖ్యమగువ్యవహారము రైతులు శ్రద్ధతో తెలిసికొందురుగాక!

వివిధ విషయములు

భారతి ...

ఇటీవల మిస్ మేయో హిందూస్థానుకు వార్పి «భారతమాత» అను గ్రంథము ప్రకటించి యున్నారు. అందుగల విషయము లన్నియు అసత్యములయి యున్నవి. ఇంగ్లీషు వారికి భారతీయులకవమానకరములై యున్న వి. భారతీయులీ గ్రంథమును నిషేధించుటకై ప్రభుత్వమును గోరుచున్నారు.

నూతన శాసనము

రంగేలా రసూల్, వర్తమాను అభియోగములవలన దేశమునం దలజడి కలుగుటచే ఇకముందు మత ప్రవర్తకుల దూషించి గ్రా యకుండునట్లు ఇండియా ప్రభుత్వము వారొక శాసనము గావించనున్నారు. ఇండియను పినలు కోడు ౧౫౩ సెక్షను యీ విషయమై తగియున్నట్లు తలంచుచున్నను నూతన శాసనము కొంతవసరమయినది.

జగ్లుల్ పాషా సా॥ చనిపోయిరి

జగ్లులు పాషాగారు ఆగస్టు నెల ౨౩ తేది చనిపోయిరి. వీరు దేశ స్వాతంత్ర్యమునకెంతయో పాటుపడినవారు. వీరు ౧౮౬౦ సం॥మున జన్మించిరి. వీరు కొంత కాలము మంత్రిగ నుండిరి. కాని వీరి చర్యలు బ్రిటిషువారు సహించలేదు. ప్రవాసమున కంపబడిరి. ఇన్ని కష్టములనుభవించి దేశ స్వాతంత్ర్యము కొంతయందు సంపాదించిరి.

«సాక్షి» సంఘపు స్థాపనము

«సాక్షి» సంపుటములు మరల ప్రకటింపబడుననియు, జంఘాల శాస్త్రి బదరీ నారాయణము నుండి ఒక గ్రంథము సంపాదించి కొని తిరిగి వచ్చుటచే సాక్షియుపన్యాసములు ఆంధ్ర పత్రికలో ప్రకటింపబడుననియు శ్రీయుత పానుగంటి లక్ష్మీనరసింహారావు ప్రకటించి యున్నారు.

నాగపూరు సత్యాగ్రహము

పోలీసువారు ఆగస్టు ౨౦ తేది రాత్రి ఒక వలంటీరును అరెస్టు చేసిరి. అందువలన వలంటీరులు, కొందఱు తహసీలు కచ్చేరి గేటునందు పండుకొని రాకపోకలు ఆగిపోవునట్లు చేసిరి. ప్రజలు గుమిగూడిరి. కాని పోలీసువారు గుంపును చెదరగొట్టిరి.

సక్కో వెంజెట్టిల మరిడీయుల

ఈ నెల ౨౨ తేది రాత్రి అమెరికా ప్రభుత్వముచే ఉరిదీయబడిరి. దీనికిపూర్వము చెఱశాలను సైనికులు కావలాగాయు చుండిరి. వీరు కమ్యూనిష్టులు.

మైసూరు మహా రాజాగారికి రాట్నము

[illegible]

మహాత్మా గాంధీగారు మగనులాలు గాంధిగారిచే చేయబడిన రాట్నము మహారాజాగారికి నొసంగిరి. ఇది యెల్లప్పుడు రాచభవనములయందు వుంచుచుందునని వారు కోరిరి. మైసూరునందు ఖాదీవిధికి రు ౫౦౦౦౦ వసూలు అయినవి.

భారత శాసన సభ

నిరోధ శాసనము ను రద్దుచేయుచు ఎగ్జిక్యూటివు ప్రభుత్వపు టుత్తరవులను పరిశీలింప హైకోర్టు వారికి అధికారమిచ్చుచు వ్యక్తి స్వాతంత్ర్యము రక్షించుటకై సర్ హరిసింగు గవరు రూపపాదించిన బిల్లు అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను. ఈసమావేశమునందు ఇది ప్రభుత్వము వారి ప్రథమ పరాజయము.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ

కలకత్తా విశ్వవిద్యాలయ వేదాంత ప్రొఫెసరులగు యస్ రాధాకృష్ణన్ ఎం ఎ, ఎల్ టి గారు డిసెంబరు నెల ౫ వ తేది బెజవాడయందు జరుగుపట్టప్రదానసభయందు హితోపన్యాస (కాన్వొకేషన్ అడ్రెసు) మొసంగుటకు అంగీకరించిరి.

దీనికి ఫలితముగ పెక్కు నగరములందు ఆందోళనము జరుగుచున్నది. జెనివాలోని జాతీయ సభాకార్యాలయ కిటికీలు బ్రద్దలు చేయబడినవి. జనసమూహమెక్కువ నుండుటచే పోలీసువారేమియు చేయలేక పోయిరి. అన్ని వోట్లు [illegible]

దీనబంధుకు సన్మానము

బొంబాయి కార్పొరేషనువారు సి యఫ్ ఆండ్రూసు గారికి సన్మాన పత్రము సమర్పించిరి. వారు దానికి జవాబొసగుచు దక్షిణ ఆఫ్రికాలోని బొంబాయి రాష్ట్రీయులు పూర్వమునుండి చాల పాటు పడుచున్నవనియు, దక్షిణాఫ్రికా భారతీయులచట తమ స్థిరవాసము లేర్పరచుకొనవలయుననియు, అచట సంపాదించిన ధనము అచటి నూతన జీవితాభివృద్ధికొరకు ఆ దేశమున వెచ్చించవలయుననియు, వారు తమ సంతానమునకు దక్షిణాఫ్రికా మాతృదేశమను భావము బోధించవలయుననియు, వాక్రుచ్చిరి.

చెన్నపురి శాసన సభ

శాసన సభయందు కాంగ్రెసు సభ్యులగు స్వామి వేంకటాచలము శెట్టిగారిచే మంత్రులపై విశ్వాస రాహిత్య తీర్మాన ముపపాదింపబడెను. తీవ్రచర్యానంతరము అధిక సంఖ్యాకులు ప్రతికూలముగ సమ్మతుల నొసగుటచే వీగిపోయెను.

గుజరాతు వరదల సహాయముకై

మహాశయులారా!

కొలది దిన ముల క్రిందట గుజరాతు లోవరదలవల్లగలిగిన మహోపద్రవమువలన బహుజనులు అవస్థలను పడుచున్నారు. ఇండ్లు కూలిపోయినవి. ప్రజలు తిండిలేక హింసనొందుచున్నారు, గ్రామములు నశించినవి. [illegible]

భాగ్యనగరమందలి ప్రఖ్యాతి వహించిన మనవర్తకులును, తత్పరిసర గ్రామములందలి వారును, గుజరాతు సోదరుల యాపన్నివారణార్థమై యీసమితిని స్థాపించుకొనుట మిగుల సంతోషకరము. ఆది దినంబులనుండి మేము విరాళములకై, యీపట్టణముల గల పెద్ద మనుష్యులకడ కేగి యిదివరకు ౭౦౦౦ రూపాయలు వసూలు చేసి యున్నాము. ఇంకను పంపవలసి యున్నది. కావున దయాళువులగు మీరందరు సోదరుల దుస్థితిని విచారించి ధనసహాయము చేయగలందులకు ప్రార్థించుచున్నాము. వారివారికి తోచిన ప్రాతవిగాని, క్రొత్తవిగాని వస్త్రంబుల నిచ్చువారును, విరాళముల నొసగువారును యీదిగువ సంతకము చేసిన వారికి పంపి కృతార్థులగుటకై వినయ పూర్వకముగా వేడుకొనుచున్నాము.

ఇట్లు

ఓరుగల్లు నరసింహాము

సెక్రటరీ దక్షిణ మానవ సేవాసమితి

మొదలగు

నోటీసు

సికంద్రాబాదు డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో స్మాలుకాజెస్ నెం అ ౩ ౫౦

1 27 సాలు

అందె రాములు విష్ణు వెంకయ్య } ఒట్టల వర్తకులు పాట్ బజారు సికింద్రాబాదు వాదులు

VERSERS

మహమ్మదు కాసమ్ వయస్సు ౫ఏండ్లు తండ్రి, వర్తకుడు, కాపురస్థలము రామరెడ్డి కామారెడ్డి తాలూకా జిల్లా నిజామాబాదు


ప్రతివాది.

ఇందువల్ల ప్రతివాదికి తెలియజేయునదేమనగా ఖాతా బాకి క్రింద వాలీ రూ 120-7-౦ లకు ప్రతివాదిపైన వాదులు తెచ్చిన పదరు దావా 8వ సెప్టెంబరు 1927 కు వాయిదా వేయబడినది. ప్రతివాది హాజరు కాకున్నను దావా విచారింపబడును.

సికింద్రాబాదు. { వల్లూరుసూర్యనారాయణ
28 8 27

వినాయక చతుర్థియగుటచే రాబోవు బుధవారము పత్రిక ప్రకటింపబడదు

గో. ప. సం.



ఇంగ్లాండునకు పోవు విద్యార్థులు

ఈ వారమున మనరాష్ట్రవాసులగు పలువురు విద్యార్థులు వివిధ విద్యల నభ్యసించుటకై ఇంగ్లాండునకు పోవుచున్నారు. వారిలో ముఖ్యులు రాజా శ్రీనివాసరావు కార్వాన్కరు బి ఎ దామోదర రెడ్డి బి ఎ వేనేపల్లి లక్ష్మారావు బి ఎ రాంరావు కోరట్కరు, కిషన్‌రావు అత్రే బి ఎ డాక్టరు బోర్గాంకరు గార్లును మరికొందఱు మహమ్మదీయ యువకులును నై యున్నారు

పై వారిలో మొదటివారు ఇచ్చట విఖ్యాతులగు జాగీరుదార్లు పూర్వము అవ్వలు తాలుక్దారు ఎసిచెస్కా రాజా శ్రీనివాసరావు గారి కుమారులు రెండవవారు పోలీసు మొహతెమిం పదవియందున్న శ్రీయుత కొండా రెడ్డిగారి పుత్రులు. మూడవవారు నల్లగొండ జిల్లాలోని కొప్పోలు దేశముఖులును, నిజాం రాష్ట్ర వెలమ జన సంఘ కార్యదర్శులును, నగు శ్రీయుత వేనేపల్లి నరసింహారావుగారి సోదరులు నాల్గవవారు పండిత కేశవరావు గారి పుత్రులు వీరిదివఱకే సీమకు వెడలిపోయినారు అయిదవవారు శ్రీయుత హనుమంతరావు అత్రే బి ఏ గారి కొమారులు ఆరవవారు గోపాలరావు వకీలుగారి పుత్రులు.

ఈ వారమునందు పైన పేర్కొనబడిన యాత్రికుల గౌరవార్థమై యనేక విందులు, టీపార్టీలు జరిగినవి. కాశీనాథరావు వైద్య, రామచంద్ర నాయకు బారిస్టరు గార్ల భవనమునందును, కర్ణాటక యువజనుల పక్షమునను, కర్ణాటక సంఘ పక్షమునను, ఆంధ్ర కుటీరమునందును, వివేక వర్ధనీయందును, రెడ్డి హాస్టలునందును, ఇంకను పలుతావులందును ఇట్టివి కొన్ని బాహాటముగను, కొన్ని ప్రత్యేకముగను జరుపబడినవి.

ఈ విద్యార్థులలో నెవరెవరే విద్యనభ్యసించుటకై పోవుచున్నారో వివరములు తెలియలేదు. అయినను బ్యారిస్టరీకిని, వైద్యమునకును అర్థశాస్త్రముకొరకును అనుచున్నారు న్యాయవాద వృత్తియందున్నత విద్య నభ్యసించవలయునన్న మనదేశమునందే తగిన సంస్థలున్నవి అదియును గాక సీమకు వెడలి యీ విద్యను చదివి వచ్చినవారెందరో ఇప్పుడు గలరు ఇప్పుడు దేశమునకు వారి అవసరము లేదనియే చెప్పవచ్చును వైద్యమునందు ఎం బి సి ఎం ఉన్నతపరీక్షకు కూడ హిందూస్థానమునందు శిక్షణ కొసంగబడుచున్నది అట్టి యున్నత వైద్య పరీక్షలలో గడతేరి కొన్నాళ్లనుభవము సంపాదించి ప్రత్యేక విషయమును గూర్చి ఇంకను తెలిసికొనవలయునన్న సీమకు వెడలుట యుపయోగకరము.

ప్రస్తుతము భారతీయులు పరిశ్రమలయందును, ఇంజనీరింగు, సైన్సు, యందును ప్రావీణ్యము గావలసియున్నది దేశసంపద అభివృద్ధిపరచుటకీ విద్యలే మూలాధారములు అన్ని దేశములవారికన్న మనము పరిశ్రమలయందు వెనుకబడియున్నాము – విదేశీయులు చిన్న చిన్న వస్తువుల సిద్ధపరచి కోట్లకొలది ధనమార్జించుచుండ మనము యుద్యోగముల కొఱకు పెనుగులాడుచున్నాము. వారిచే తయారు చేయబడిన వస్తువుల జీవితావసరములుగా జేసికొని వారికి దాసులమై జీవితముల గడుపుచున్నాము మన దేశమునందు మిక్కుటముగ పండుచున్నట్టి ముడి పదార్థముల విదేశములకు చౌక ధరల కెగుమతిజేసి వానివలననే తయారు కాబడిన వానిని హెచ్చు వెలలనొసంగి గైకొనుచున్నాము పరిశ్రమలయందు మనము నిపుణులమై యున్న ఇట్టి ముడివస్తువులనుండి యెన్నియో అవసర పదార్థములు సిద్ధపరచి లాభము పొందవచ్చును గదా! వారి దేశములకుపోయి మనము నేర్వదగినది ముఖ్యముగా యీ విద్యలే. ప్రస్తుతము దేశమునకు కావలసినవి ఇవియే ఆర్థిక స్వాతంత్ర్యమునకివియే మూలాధారములు. కాన సీమకు వెళ్లు విద్యార్థులు పూర్వాభిప్రాయములు విడచి తమకును, దేశమునకును, లాభకరమగు విద్యల నార్జించుట [illegible] లేనిచో వీరు వెచ్చించు వేలకొలది ధనము వ్యర్థమగును. [illegible] కనుక పై విద్యార్థులందఱును ఆలోచించెదరు గాక

యాత్రికులగు వీరందఱకును ఈశ్వరుడు ఆరోగ్యమును ప్రసాదించి వీరి ఉత్తమోద్దేశములను నెరవేర్చి వీరు సుఖముగ స్వస్థలముల జేర్చుగాక యని ప్రార్థించుచున్నాము వీరు తమ దేశమునకవసరమగు పాశ్చాత్య విద్యలనభ్యసించి దేశమును, దేశీయులను, దేశ సంప్రదాయములను సదా దృష్టియందుంచుకొని, దేశ సేవకై ద్విగుణీకృతోత్సాహముతో కృతార్థులై మరలివత్తురని నమ్ముచున్నాము.

రాజేశ్వర రావుగారిని గూర్చిన సభ

«రహబరె దక్కన్» దినపత్రికలో «వివేకవర్ధనీ థియేటరులో హిందువుల సభ» అను శీర్షిక క్రింద ప్రకటితమైన వ్యాసముయొక్క విమర్శనా భాగము వేరొకచోట కానవగును. ఇందలి వాదవివాదములను గూర్చి మేము చర్చింపదలంపము కాని సభ యందుండిన వారమగుటచేత వ్యాసములోని కొంత అసందర్భ విషయములను మాత్రము ఉల్లేఖింపకుండజాలము మొదటిది పండిత కేశవరావు గారు కీ॥ శే॥ రాజేశ్వర రావు గారిని «మక్కార» అని సంబోధించిరను సంగతి. ఇది సత్యము కాదు "నాకు వారితోగల మైత్రతను బట్టి కీర్తిశేషుడు «మక్కార్»గా ఉండునని నేను నమ్మను" అని పండిత కేశవరావు గారనిరి. అంతే. ఇట్టి స్థితిలో జరిగినదానికి కేవలము విరుద్ధముగ వ్రాయుట లేఖకునకు న్యాయము కాదు రెండవది అధ్యక్షులు ప్రబోధించిన వచనమునకు దురుద్దేశము నారోపించుట. శ్రీయుత రామచంద్రనాయకు గారు దేశమున అల్లరి కలిగింపవలయునను ఉద్దేశము కలవారు కారు వారధ్యక్షులుగనుండిన ప్రతి సభయందును ఉపన్యాసాంతమున సభాసదులను శాంతముగ నుండ ప్రబోధించుచుందురు. రహబరు వ్యాస లేఖకునకీ సంగతి క్రొత్తదైనచో గాక శాంతము నుగోరునట్టి వారునగు ఉత్తమ పౌరునిపైన నిట్టి నిందారోపణము చేయుటయు అట్టినిందలుగల వ్యాసమునకు తావిచ్చుటయు చింతనీయమని మా యభిప్రాయము.



స్థానిక వృత్తాంతములు

విద్యార్థుల సన్మానము

గత బుధవారము నాడు వివేకవర్ధని పాఠశాలా సంఘమువారు, తమ పాఠశాల యొక్క పూర్వ విద్యార్థులగు శ్రీయుతులు (౧) రాజా శ్రీనివాసరావు బహద్దరు బి ఏ (౨) జెట్టిపల్లి లక్ష్మణరావు బి ఏ (౩) దామోదర రెడ్డి బి ఏ గార్లు ఆంగ్ల దేశమునకు విద్యాభ్యాసమునకై పోవుచున్న సందర్భమున నొక ఫలహారపు విందును, సభను సమావేశపరిచిరి సుమారు (౨౦౦) అతిథులుండిరి విఖ్యాతులగు వెంకటరామారెడ్డి కొత్వాలుగారు అధ్యక్షత వహించిరి ఎందరో మహాశయులు సభ నలంకరించి యుండిరి సితారు, సారంగీ వాయిద్యములతోటి సంగీతముతో సభా కార్యము లారంభమయ్యెను పండిత కేశవరావుగారు విదేశములకు పోవుచున్న ఈ యువకులను ప్రశంసించి, హిందూ దేశమున లోపించినట్టియు, ఆంగ్ల దేశముననున్నట్టియు, అమూల్యమగు పదార్థమును అన్వేషించి, తీసికొనివచ్చి తన జేబులో పెట్టవలయునని ప్రోత్సహించిరి యువకులును వారి హితవచనములకు కృతజ్ఞతను దెల్పుచు ప్రత్యుత్తరము లొసంగిరి అధ్యక్షులు తమ యుపన్యాసమున పరదేశముల కేగుచున్న యువకులు తమ వర్తనమును ఆదర్శప్రాయముగ నుంచుకొనవలయు ననియు, పాశ్చాత్య దేశములందువిరివిగానుండు దురాకర్షణములకు లొంగక పట్టుదలగా నుండవలయుననియు, హెచ్చరించిరి తరువాత అధ్యక్షులును, యువకులగు ఆనాటి ముఖ్య అతిథులును పుష్ప మాలాలంకృతులుగా చేయబడిరి శ్రీయుత రామచంద్ర నాయుడు గారు [illegible] స్వాగతమును, [illegible] పరామర్శయును, విద్యా విషయికమగు [illegible] కీర్తించిరి తరువాత అల్పాహారములు జరిగినవి సభ రా ౯ గంటలకు సమాప్తమైనది ముఖ్యాతిథులలో శ్రీరాజ శ్రీనివాస రావుగారు మూడువేల రూపాయలు వివేకవర్ధని పాఠశాలకు దానమొసగిరి

యాదవ సంఘము

ఈ సంఘమువారు శ్రీకృష్ణ జన్మాష్టమి నుండి క్రమముగా ఉత్సవములు జరుపుచున్నారు బుధవారమునాటి రాత్రి యాదవ వంశజుడగు హరిదాసు (వెంకటదాసు) గారిచే హరికథ రుక్మిణీ కల్యాణమును చెప్పించిరి యాదవ కులస్థుల యందు ఏకీభావము కలిగింపయత్నించుచున్న ఈసంఘము వారిలో ముఖ్యముగ శ్రీయుతులు సంగెము సీతారామయ్య, పోలం వీరయ్యగార్లు ఎంతయు ప్రశంసార్హులు శ్రీ సీతారామయ్యగారు, క్షయ వ్యాధి గ్రస్తులగు తమ భార్యతోగూడ మదనపల్లిలోనుండియు, ఈయుత్సవమును జరుపుటకై ఎంతో ప్రయాసమున నిచ్చటికి వచ్చి యుండుట, వారి త్యాగమునకు, స్వసంఘాభిమానమునకును నిదర్శనము

భూమ్యాదాయ శాఖామంత్రి

[illegible] ట్రెంచ్ గారు వారంరోజులు దౌరా చేసిరి. వీరు కలరా వ్యాపించు స్థలముల తనిఖీ చేసి తిరిగివచ్చిరి.

వకీళ్ల సంఘము విందు

గురువారమునాడు హైకోర్టులో సాయంత్రము (౫) గంటలకు వకీళ్ల సంఘము పక్షమున ఉద్యోగ విసర్జన మొనర్చిన పండిత కేశవరావుగారి యొక్కయు, నూతనముగ న్యాయవాది పదవి నలంకరించిన పండిత గిరిరావుగారి యొక్కయు, గౌరవార్థము విందు జరిపిరి హైకోర్టు [illegible], న్యాయవాదులు [illegible] హాజరైరి, మహమ్మదీయులును [illegible] అల్పాహారములమర్చబడియుండెను [illegible] అందరు కలసికొని సంతోషముగా మాట్లాడి సంతోషముతో కాలము గడిపిరి

రాణీ అహల్యాబాయి పుణ్యదినము

విఖ్యాత రాణీ అహల్యాబాయిగారి పుణ్యదిన సందర్భమున హైదరాబాదులోని సనాతన ధర్మ సభవారి పక్షమున నిసభ గత గురువారమునాడు వివేకవర్ధని పాఠశాలలో సాయంత్రము ౬॥ గంటలకు సభ సమావేశమయ్యెను పండిత కేశవరావుగారు అధ్యక్షత వహించిరి మహారాష్ట్రమునందును, కన్నడమునందును, హిందీయందును శ్రీ రాణీగారి యశోగాన రూపమగు పద్యములు చదువబడినవి శ్రీయుతులు గోపాలరావు చందావర్కరు బి ఏ వినాయకరావు హైకోర్టు వకీలు బి ఏ, ఎల్ ఎల్ బి శ్రీమతి అహల్యాబాయి (మల్లన్న డాక్టరుగారి సతీమణి) గార్లు రాణీగారి జీవిత చరిత్రమునుగూర్చి ప్రశంసించిరి అధ్యక్షులు ప్రోత్సాహకరముగ నుపన్యసించుచు శ్రీరాణి అహల్యాబాయి హిందూ దేశమును పాలించిన విఖ్యాత రాణులలోని వారేకాక, నిజాంరాష్ట్రములోని బీడు జిల్లాయందలి "చౌండా" గ్రామమున జన్మించిన వారగుటచే మనకు మహాద్విషయమనియు, ఈ సంవత్సరము ఆలస్యమైనది కాని ముందు సంవత్సరమున ఈ యుత్సవము "చౌండా" గ్రామమునందే జరుపుట ఎక్కువ ఉత్తేజకరముగా నుండును కనుక అచ్చటనే సభ జరుపవలెననియు సెలవిచ్చిరి కృతజ్ఞతా వందనము లర్పించుటతో సభ సమాప్తమయ్యెను

ఆంధ్ర బాలికల గణపత్యుత్సవము

నిరుటివలెనే ఈ సంవత్సరము ఆంధ్ర బాలికల మేళాన శ్రీమతి సాక్షిగారును, శ్రీమతి వరలక్ష్మమ్మగారును సిద్ధము చేయుచున్నారు శ్రీమతి మనోరంజితమ్మగారు ఈ విషయమున గొప్ప ప్రయత్నములు జరుపుచున్నారు నగరములోని ఆంధ్ర బాలికా పాఠశాలల బాలికల నందరిని సమావేశపరచి వారి చేత ఆటపాటలను ప్రదర్శించు ప్రయత్నము జరుగుచున్నది హిందీబాలికా పాఠశాల కార్యకర్తయగు శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు ఈ విషయమున కృషి సల్పుచుండుట ప్రశంసనీయము

ఉపన్యాస సభ

అగష్టు ౨౯, ౩౦ తేదులయందు సిటీ కాలేజి యందు ముస్లిం విశ్వవిద్యాలయ ప్రొఫెసరులగు హాదీహసన్ సా॥ బి యస్ సి "[illegible]" గూర్చి ఇంగ్లీషునం దుపన్యసించెదరు

దున్నపోతు గాయపరచుట

నాంపల్లి యందొక బాలుడు దంగుకట్టిన [illegible] దున్నపోతుల కొట్టుకొని ఒక దున్నపోతు పైకెక్కి పోవుచుండెను. గున్నపోతులు పోట్లాడి బాలుని కొమ్ములతో పొడచి క్రిందవేసెను అందువలన అతనికి చాల గాయములు తగిలెను.

(రిపోర్టరు)

వీడ్కోలు

గురువారము రాత్రి ౧౦ గంటలవేళ నాంపల్లి స్టేషనుపైన హైదరాబాదు ప్రముఖులు పలువురు ఇంగ్లాండునకేగు విద్యార్థుల నంపుటకై సమావేశమై యుండిరి పండిత కేశవరావు, గోపాలరావు, వినాయకరావు, బాలప్ప సెట్టి గారును, [illegible] గారును ఇతరులును పుష్పహారములతో విద్యార్థులను నింపివేసిరి ఆశీర్వాదము లొసగిరి [illegible] రాజా శ్రీనివాస రావుగారు [illegible] అచ్చటనుండి [illegible] లక్ష్మణరావు బి ఏ గారిం కలసికొందురు ఇద్దరును కలసి [illegible] అగష్టు ఎస్ ఎస్ "[illegible]" అను స్టీమరుపై ఇంగ్లాండునకై బొంబాయినుండి వెడలెదరు

దివ్యజ్ఞాన సమాజసభ

ఈసభ హైదరాబాదు దివ్యజ్ఞాన సమాజ భవనమున థియోసాఫీకు సంపాదకులగు మిస్సెస్ కౌజన్సు అధ్యక్షత క్రింద నిన్న సాయంత్రము ౬-౩౦కు ప్రారంభమయినది మిసెస్ జూలియా హాచ్, కౌసన్ "జీవాత్మను జ్యోతి ప్రకాశించుచున్నది" అను విషయమునుగూర్చి యుపన్యసించిరి నేడు ఎం వెంకటరామయ్యగారు బి ఏ బి ఎస్ మాస్టర్సు (Masters గూర్చి మాట్లాడెదరు రేపు ఉదయము ౯ గంటలకు అబ్దుల్ కరీం సా॥ బి ఏ "ముసల్మానులు అవతార పురుషుడు" గూర్చి యుపన్యసించెదరు ఆనాడు సాయంత్రము ౫ గంటలకు సికింద్రాబాదులోని [illegible] హాలునందు కూడ పై వక్తల యుపన్యాసములు జరుగును

ప్లేగు

సికింద్రాబాదు నందలి హిల్ స్ట్రీటు నందు [illegible] వ్యాధిగ్రస్తమయ్యెను ఇంతవరకు ౩౭౫ గురికి టీకాలు వేయబడినవి

వైద్యశాఖాధ్యక్షులు

మేజరు ఖాజా మొయినొద్దీన్ సా॥ ఎం [illegible] ఉస్మానాబాదు [illegible] నివారణ కార్యము జేయుటకై [illegible] వెళ్లియున్నారు

ఉపాధ్యక్షులగు మేజరు మహమ్మదు [illegible] సా॥ ఎం బి సి హెచ్ బి వైద్యశాలల తనిఖీ చేయుటకు దౌరా వెళ్లియున్నారు

పరిశ్రమల పాఠశాల భవనములు

ఈస్థానమున నెలకొల్పబడు పరిశ్రమల పాఠశాలా భవనములకు, ఒకలక్ష ఏబదివేల రూపాయలు అంగీకరింపబడినవి ఒకటే [illegible] బడును

చావమోదుట

గత సోమవారము నాడు నల్లగుట్టవద్ద వకీలు మహమ్మదు అనువానిని [illegible] చావబాదిరి అతడు ఆసుపత్రియందున్నాడు

సుజాత సంపాదకులకు జుర్మానా

[illegible] వర్మగారు సైకిలుపై దీపము లేకుండ పోవుటచే పోలీసు మొదటి [illegible] గారు రు॥ ౪ జుర్మానా విధించిరి

మసీదు నిర్మాణము

ఔరంగాబాదు మసీదు నిర్మించుటకుగాను ప్రభుత్వమువారు రు॥ ౧౦,౦౦౦ లు మంజూరు చేసిరి

మహారాజా బహాదురు

శ్రీకృష్ణప్రసాదు బహాదురు యెమినుస్సుల్తనత [illegible] గురువారము నాడు [illegible] పోయిరి

నిమ్నజాతి బాలుర పాఠశాల

ఆసిఫాబాదు పాఠశాల స్థాపనోద్దేశము కొర్వ్ [illegible] భాగ్యరెడ్డి వర్మగారు పంపుకొనిన దరఖాస్తును లోకల్ ఫండు కమిటీవారు [illegible] రూపాయలు (వార్షికముగా) [illegible] ఇవ్వవలెనని [illegible] గారికి సిఫారసు చేసినారు, అని తెలియుచున్నది. ఇప్పటి [illegible]!

చౌసెదౌప్పి బజారులో బాలికా పాఠశాల

ప్రస్తుతము లోకల్ ఫండు [illegible] నడపబడుచున్న బంగ్లాను బాలికా పాఠశాలగా [illegible] కమిటీవారు అభిప్రాయపడుచు, తగువిధమైన మార్పులు చేయుటకు [illegible] చేయించుటకు, కమిటీవారు తీర్మానించిరి.

శాసన సభా సంస్కరణము

నవాబు [illegible] బహాదురు ప్రభుత్వ సభ [illegible] శాసన సభా సంస్కరణమును గూర్చి [illegible] ప్రవేశపెట్టినా [illegible] తెలియుచున్నది.

హైదరాబాదులో [illegible] ఫారము (పొలము)

[illegible] సమీపమున [illegible] భూమిని ప్రభుత్వమువారు కొని [illegible] వ్యవసాయము చేయుటకు ఏర్పాటు చేయుచున్నారు. [illegible] బి. ఏ., ఎం. ఎస్. [illegible] అమెరికా దేశమునందలి విశ్వవిద్యాలయమునందు [illegible] సంవత్సరముల వరకు వ్యవసాయ విద్యయందు [illegible] వ్యవసాయ [illegible]

విరాళము

[illegible] తెలుగు గ్రంథాలయమునకు [illegible] విరాళమిచ్చిరి.

[illegible] రెడ్డిగారు

[illegible] గ్రంథాలయ [illegible] రెడ్డిగారి [illegible]

రెడ్డి హాస్టలులో సభ

నిన్న [illegible] రెడ్డి హాస్టలులో [illegible] విద్యార్థులకు [illegible] శ్రీయుత [illegible] దామోదరరెడ్డి బి.ఏ. [illegible] ఇంగ్లాండునకు [illegible] శ్రీయుత [illegible] దామోదరరెడ్డి బి.ఏ. గారిని [illegible] సభ [illegible] ఆర్. దామోదరరెడ్డి గారు శ్రీయుత [illegible] రామచంద్రారెడ్డిగారి [illegible] వెంకటరామారెడ్డి గారును, శ్రీ [illegible] రెడ్డి [illegible] గారు అగ్రాసనాధిపతిగా [illegible] విదేశములకేగు విద్యార్థి [illegible] ఉపదేశముచేసిరి. [illegible] వారికి [illegible] పిమ్మట రామచంద్రనాయకగారు అగ్రాసనాధి[illegible] కృతజ్ఞతా వందనము [illegible] ఇంగ్లీషు వారిలో "[illegible]", కాలము యొక్క విలువను గుర్తించుట (Punctuality) [illegible] మనము నేర్చుకొనవలెనని తెలిపిరి. పిమ్మట [illegible] జరిగెను. సభ రాత్రి [illegible] గంటలకు ముగిసెను.

రాజకుమారుల విద్యా విధానము

ప్రభుత్వమువారు [illegible] రాజకుమారులకు [illegible] వివిధ [illegible] హైదరాబాదు [illegible] వ్రాయుచున్నది.

"వివేక వర్ధనీ థియేటరులో హిందువుల సభ"

[illegible] ప్రకటింపబడిన [illegible] కార్యదర్శులు [illegible] క్రింద వ్రాయుచున్నారు —

"[illegible] సభ [illegible] బ్రాహ్మణ [illegible]

[illegible] అని చెప్పుట ఆరంభించెను.

[illegible] సంబంధము [illegible]

[illegible]

పైగంబర్ మహమ్మదు

కలలో వచ్చుట

బ్రతికి యుండినప్పుడు బ్రాహ్మణ బ్రువుడుగా నుండి చనిపోయిన తర్వాత ముసల్మానుల రీత్యా "ఖదఫన్" చేయబడి మొదలు రాజేశ్వరరావుగా నుండి యున్నతడు అబ్దుల్లతీఫ్ అను పేర వ్యవహరింపబడిన వారి విషయమై, ఒకరు రహబరెదక్కన్ పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు —

"అబ్దుల్లతీఫు గారికి అనేక ముసల్మానులు ప్రియమైన స్నేహితులై యుండిరి మరియు వారికొరకై ప్రాణము బోవ్వ జెప్పుటకుకూడ సంసిద్ధులైనవారు. అబ్దుల్లతీఫుగారు చనిపోవుటకు పూర్వము మూడు దినములనుండియు ముసల్మానుల తన చెంత నుంచుకొని యుండెను. ఇతడు చనిపోవుటకు పూర్వము సుమారు రెండు సంవత్సరముల నుండి తన శరీర విషయమై చాల చింతించుచుండెడివాడు. తాను చనిపోయిన తర్వాత తన శవమును కాల్చెదరో, లేక పూడ్చెదరో, యని చింత యతనిని బాధించుచుండెను. కాని ఒకనాడు శ్రీ పైగంబర్ మహమ్మదుగా రతని స్వప్నములో ప్రత్యక్షమై "నీశవము మాత్రము కాల్చబడవు" అని సెలవిచ్చిరి. నాటినుండియు "అబ్దుల్లతీఫు" గారు చింతలన్నియు మాని సంతోషముగా కాలము గడపుచుండెను."

శిరోతైలము

(దీనిని చేయు విధము)

శ్రీయుత గురుదత్ సింగుగారు

(గోలకొండ పత్రికకు ప్రత్యేకము)

[శ్రీయుత గురుదత్ సింగుగారు సిక్కుమతస్థులు. వీరు "సయన్సు" లలో (రసాయనాదిశాస్త్రములలో) మంచి యనుభవము కలవారు. చేతిపనులు అనగా సబ్బులుచేయుట, సువాసన తైలములు చేయుట, సామ్ములకు వెండి బంగారు నీరుపోయుట మున్నగు పనులు, ప్రతివాడును సులభముగా తక్కువ వెలతో తయారు చేసికొను పద్ధతు లెరిగినవారు. వీరీపత్రికలో కొన్ని వ్యాసముల పై విషయముల గురించి వ్రాయగలరు. ప్రకృతము సువాసన తైలములను సిద్ధముచేయు విధాన మొకటి యిందు చూపించి యున్నారు. మరియు వీరు ప్రతిశుక్రవారము ౨-౪ గంటల కాలమందు ఎవరు వచ్చినను నుచితముగా తమకు తెలిసిన విషయముల నేర్పుచున్నారు. గో. సం.]

నేటి నవనాగరికులు (ఫేషనుగలవారు) నానా విధములగు నూనెలుపయోగింతురు. అనూనెలు గ్యాస్ (గ్రీజు) వలన తయారైనట్టివి. వాని యుపయోగము వలన వెంట్రుకలు తెల్లవగును మరియు ముక్కునుండి నీరు కారుచుండును. నూనె నుపయోగించుకొనినప్పుడు మనస్సున కానందము కలుగును. కాని కొన్ని గంటల తర్వాత కండ్లు మండుటయు ప్రారంభమగును. అనగా మెదడులో నష్టము చేయును. ఇది మా అనుభవము. ఈ లోపములు లేనట్లుగా శ్రేష్ఠమైన మూలికలచే మేము నూనెను తయారుచేయుపద్ధతిని క్రింద చూపినారము. దీనిని ప్రతివారును మిషనుల సహాయము కోరక, శ్రమయుగెత్తనను లేక తాముందు చోటులోనే సులభముగా తయారుచేసి కొనగలరు. ఈనూనె సువాసన యిచ్చునదియే గాక ఆరోగ్యమును గూడ కలిగించును. పాఠకులందరు దీనివలన లాభము పొందుదురని నమ్ముచున్నాను.

౧ తెల్లనువ్వులనూనె ౫ సేరులు
౨ కొబ్బెరనూనె * ౩ ఛటాకులు (౧౫తులములు)
౩ నాగర్ మోథా ౬ మాసములు (౪ తులములు)
౪ రతన్‌జోత్ ౩ మాసములు (౦।౦ తులములు)
౫ సంత్రా బెరడు (పండు మీదపై తోలు తాజా లేకున్న యెండినది) (౫ తులములు)
౬ ఖస్ (వట్టివేళ్లు) (౪ ,,

కడపటి నాలుగు అనగా నాగర్ మోథా రతన్‌జోత్, సంత్రా బెరడు, ఖస్, ఈ నాల్గింటిని పై చెప్పిన భాగము ప్రకారము తీసికొని, బాగుగాదంచి పొడి చేయవలెను. అల్యూమినమ్ పాత్రలో దీనిని చేయవలెను. రాగి, కంచు మున్నగు పాత్రలో వేయకూడదు. లేక మట్టిపాత్ర నుపయోగించవచ్చును. దీనిలో ౩౦ తులముల నీరుపోసి పాత్రను బాగుగా మూసి ౧౨ గంటల కాలముంచవలెను. పిమ్మట నీటిలోని పొడిని చేతితో బాగుగా నానీటిలోపలనే పిసుకవలెను. పిమ్మట పైన చెప్పిన నువ్వులనూనె, కొబ్బరినూనె పైతూకముల ప్రకారము దానిలో వేసి మూసియుంచవలెను. గోధుమపిండి తడిపి బాగుగా జిగటువచ్చునట్లు పిసికి పాత్రపై మూసిన మూకుడుచుట్టును గాలి లోపలికి పోకుండునట్లు పిండిచే మెత్తవలెను. పిమ్మట పాత్రను పొయ్యిపై నుంచవలయును- రెండు కట్టెలతో మంట చేయవలెను. విశేషముగా ఆవిరివచ్చునట్లు పాత్రలోని ద్రావకమును కాచకూడదు. సాధారణమైన మంట చేతనే ౫ గంటల కాలమువరకు కాచవలెను. పిమ్మట పాత్రను దింపి చల్లగా నగువరకు కాకపో మంచవలెను. తర్వాత పాత్రను తెఱచి పిట్టపై తేలినట్టి నూనెను తిన్నగా వేరు పాత్రలోనికి పోయవలయును. ఈ నూనెను ఎన్నడు నిమ్మబుడ్డిలో పడబోసి సీసాలో పోయవలయును. అందు ౧ తులము (మూడి) కర్పూరము బాగుగా నూరి సీసాలోవేసి బాగుగా సీసను కదిలించవలయును. దీని ౧౨ గంటలవర కటువేయుంచి పిమ్మట యుపయోగించుకొనవచ్చును.


గోలకొండ పత్రికలో మీ ప్రకటనలు వేయించి లాభముపొందుడు.

పరిభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచము నందున్న సంస్థలును డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌననందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని మీకే తెలుపదును. అందువలన ఇతర రకముల బండ్లకన్న డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముకేవినియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, నమూనా చూడగోరువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car . . .
Dodge Brothers Touring Car . . . . .
Graham Brothers 1-Ton Chassis . . . .
Graham Brothers 1½-Ton Chassis . . . .
Delivered

బొంబాయి సైకెలు ఏజెన్సీ

ఆండ్రు మోటారు లిమిటెడ్.

౭౨, ౫౩, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్.)

[illegible] మోటర్ స్టోర్సు. సికింద్రాబాదు

DODGE BROTHERS COMMERCIAL CARS

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్
సంవత్సరమునకు చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, , ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn